సైబర్ మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా ప్రజలు సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి వలలో పడవద్దని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల ద్వారా ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన ఒక ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఏపీకె ఫైల్స్, జీమెయిల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. లాటరీ తగిలిందని, బహుమతులు వచ్చాయని చెప్పే మోసపూరిత సందేశాలను నమ్మవద్దని కోరారు. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని, తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు అనుమానం వస్తే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సైబర్ మోసాలను నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 23 జూన్ 2025 — 8 పేజీలు

2 లో

వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటాం అధైర్యపడవద్దు

- ఎంపి, మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటాం అధైర్యపడవద్దు,ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని రాజంపేట పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ (హెంశాఖ) సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. ఆదివారం కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపి,మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావాలన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అందిన సంక్షేమం, అబివృద్ధిని వివరించి చంద్రబాబు మోసాలపై ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే అని, కార్యకర్తలు, నాయకులు, మహిళలు సమన్వయంతో పనిచేసి జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు శ్రమించాలన్నారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై సుధీర్ఘంగా చర్చించారు. పార్టీకి గెలుపే లక్ష్యంగా పనిచేసి

జీవిత భాగస్వామిని కోల్పోయిన తర్వాత మళ్లీ వివాహం చేసుకోని మహిళను వితంతువు అంటారు. సమాజంలో అసమానతలను తొలగించి వారిని అన్ని విధాలా గౌరవించేందుకు ఆదరించేందుకు వారి హక్కులపై అవగాహన కల్పించేందుకు ప్రతి యేటా జూన్ 23వ తేదీన అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం జరుపుకుంటారు. సాంకేతికంగా ఎంత ఎత్తుకు ఎదిగినా కొన్ని కొన్ని ఆచారాలలో మార్పు రాలేదు. నేటికీ సమాజంలో వితంతువులకు న్యాయం జరగలేదు. కొన్ని దురాచారాలను ఎదుర్కొంటూనే అన్యాయానికి గురవుతున్నారు. ఇటువంటి వారికి వారి హక్కులు బాధ్యతలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం కోసం అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం జరుపుకుంటున్నాం.

విశాలాంధ్ర-వేంపల్లి



వి 'తంతు' కాకూడదు

నేడు అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం

2 లో

భర్త చనిపోయిన తర్వాత వితంతువులుగా మారిన మహిళలు సమాజానికి జెడిసి సంఘానికి బెదిరి కొన్ని దురాచారాలను ఎదుర్కొనక తప్పలేదు. భారతదేశంలో వితంతువుల సమస్యలు చాలా క్లిష్టమైనవిగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వారికి ఇంకా ఎన్నో అవమానాలు, ఏకాంతం, ఆర్థిక అసురక్షితత వంటి సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. కొన్ని చోట్ల వారిని అనుచితంగా శ్రద్ధల నిమిత్తంగా వదిలేస్తారు, వారి హక్కలను హరించేస్తారు. ప్రపంచవ్యాప్తంగా 25కోట్లకు పైగా వితంతువులు ఉన్న అంచనాగా భావిస్తారు. వీరిలో చాలామంది సామాజిక, ఆర్థిక, మనసిక ఒత్తిడులు ఎదుర్కొంటున్నారు కొన్ని దేశాల్లో వితంతువులపై వివక్ష, అవమానం ఇంకా కొనసాగుతునన్నాయి. వితంతువులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంచడానికి వారి హక్కులను రక్షించడానికి ఒక రోజు. ఈ రోజున, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వితంతువులకు మద్దతు ఇవ్వడానికి వారి జీవితాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని గుర్తుచేస్తారు.

- అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం ముఖ్య అంశాలు

వితంతువులు సమాజంలో ఎదుర్కొంటున్న వివక్ష, అన్యాయంపై అవగాహన కల్పించడం వారి హక్కుల కోసం పోరాడటం.

చరిత్ర:

2005లో లూంబా ఫౌండేషన్ మొదటిసారిగా ఈ రోజును ప్రారంభించింది. 2010లో ఐక్యరాజ్యసమితి జూన్ 23ను అధికారికంగా అంతర్జాతీయ వితంతువుల దినోత్సవంగా ప్రకటించింది.

పాముఖ్యత:

వితంతువులు ఎదుర్కొంటున్న పేదరికం, వివక్షత సామాజిక ఒంటరితనం వంటి సమస్యలను పరిష్కరించడానికి ఇది ఒక అవకాశం.

అవగాహన:

ఈ రోజున, ప్రజలు వితంతువుల సమస్యల గురించి తెలుసుకోవడానికి వారి జీవితాలను మెరుగుపరచడానికి కృషి చేయాలని ప్రోత్సహిస్తారు.

కార్యకలాపాలు:

వివిధ ప్రచారాలలో పాల్గొనడం, గ్లోబల్ వేదికలలో సమస్యను లేవనెత్తడం, వితంతువుల అభ్యున్నతి కోసం పనిచేసే సంస్థలకు విరాళాలు ఇవ్వడం లేదా స్వచ్ఛందంగా పని చేయడం.

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- ఇల్లరికపు అల్లుడి తరహా అవకాశం
- వెసులుబాటు కల్పిస్తున్న వైనం

2 లో

కార్బన్ నిల్వ కేంద్రంపై ప్రేమ ఎందుకో..

స్థానిక ముద్దనూరు రోడ్డులోని నాపరాళ్ల గనుల సమీపంలో కొన్ని నెలలుగా నిషేదిత కార్బన్ పౌడర్ నిల్వ కేంద్రంపై ఈప్రాంత అధికారులకు ఏ కారణం చేతనో మక్కువ పెరిగి వాటి నిర్వాహకులపై ప్రేమ పుట్టుకొస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ కారణంగానే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు వస్తున్నప్పటికీ సదరు కేంద్రం నిర్వాహకుడికి మరో ఇరవై రోజులు గడువు ఇవ్వడం వెనుక ఆంతర్యమేమిటోనన్న ప్రశ్న ఉదయిస్తోంది. మరో వైపు నిల్వ కేంద్రం నిర్వాహకుడు తాను సంబంధిత ప్రభుత్వ శాఖల పలువురు అధికారులు, సిబ్బందికి కొంత మొత్తం ముట్టజెబుతున్నట్లు ప్రచారం చేసుకోవడం కనిపిస్తోంది.

విశాలాంధ్ర-యర్రగుంట్ల..

ప్రశ్నించే వారెవరు.!

డబ్బు సంపాదనే లక్ష్యంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లి దండ్రులను పుస్తకాలు, యూనిఫామ్ పేరుతో భారీ దందాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో రాజంపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో జోరుగా పుస్తకాలు, యూనిఫామ్‌లను అమ్ముతూ ప్రైవేటు యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. స్కూల్‌లోనే పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు.ఇందుకు ఏకంగా స్కూళ్లల్లోనే స్టాల్స్ ఏర్పాటు చేశారు.బుక్స్ మాత్రమే కాదు.. యూనిఫాం, టై, బెల్టులు తమ వద్దనే కొనాలని ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

విశాలాంధ్ర-రాజంపేట

- కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో..
- పుస్తకాల పేరిట నిలువు దోపిడీ
- కొరవడిన పర్యవేక్షణ.. పట్టించుకోని అధికారులు
- ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు

2 లో

కార్బన్ నిల్వ కేంద్రంపై ప్రేమ ఎందుకో

మొదటి పేజీ తరువాయి

కార్బన్ పౌడర్ కాలుష్యం కారణంగా ఎర్రగుంట్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రస్తుతం పడమటి గాలి వీస్తున్న నేపథ్యంలో కార్బన్ నల్లటి పౌడర్ యదేచ్ఛగా పట్టణం వైపు ప్రయాణిస్తుండడాన్ని మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. అధికారుల మద్దతు లేనిదే సదరు నిర్వాహకుడు నిర్భీతితో ఈ వ్యవహారాన్ని ఎలా కొనసాగిస్తాడని పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్బన్ పౌడర్ నిల్వ కేంద్రాలపై పత్రికల్లో వస్తున్న కథనాలను సాకుగా చూపుతూ కొందరు అధికారులు సొమ్ము చేసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నిర్వాహకుడు తాను రూ.80వేలు వెచ్చించి ఇక్కడ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నానని ఇరవై రోజులు కొనసాగేలా వెసులుబాటు కల్పించాలని ఓ క్రింది స్థాయి అధికారిని కోరగా సదరు ప్రబుద్ధుడు సరేనంటూ అంగీకరించడం వెనుక ఉన్న మతలబులపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే హక్కు సదరు కేంద్రం నిర్వాహకుడికి ఎవరిచ్చారో బోధపడడం లేదని అభ్యుదయవాదులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల తాహసీల్దార్ క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ వ్యవహారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటాం అధైర్యపడవద్దు

మొదటి పేజీ తరువాయి

పూర్వవైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, మాజీ జెడ్పిటిసి మారెళ్ళ రాజేశ్వరి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, విపిఆర్ ఖండ్రిక సహకార సోసైటి ఛైర్మెన్, యువ నాయకులు కొండూరు సుదర్శన్ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముద్దలూరు సుబ్బ రామరాజు, డివి రమణ, దామర్ల శిద్దయ్య, సాయిగణేష్, కొప్పుల శంకరయ్య,దమ్ము రఘు, యర్రతోట మహెష్ బాబు, తుమ్మల సురేష్, మత్తయ్య, ప్రశాంత్ కుమార్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వి"తంతు" కాకూడదు..

మొదటి పేజీ తరువాయి

ముఖ్య ఉద్దేశాలు:

వితంతువులకు హక్కులపై అవగాహన కల్పించటం ఆర్థిక, వైద్య మరియు సాంఘికిక పరిరక్షణ కల్పించే విధానాలపై దృష్టి సమాజంలో గౌరవంతో జీవించే హక్కు కల్పించేందుకు ఉద్యమాలు వితంతు మహిళల అర్హతలకు అనుగుణంగా పునఃస్థాపన కార్యక్రమాలు చేపట్టాలి,

మన బాధ్యత:

ఈ దినోత్సవం మనకు ఒక జ్ఞాపకం మన చుట్టూ ఉన్న వితంతువుల పట్ల మనం మానవీయంగా, గౌరవంగా ప్రవర్తించాలి. వారికి మద్దతుగా నిలిచి, సమానావకాశాలను కల్పించాలి. వారూ ఈ సమజంలో మనవలె సమానంగా జీవించగలరనే నమ్మకాన్ని వారికివ్వాలి. అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం సందర్భంగా వితంతువులను ఆదరిద్దాం గౌరవిద్దాం.

ప్రశ్నించే వారెవరు.!

మొదటి పేజీ తరువాయి

రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి కొన్ని ప్రైవేటు పాఠశాలల, యాజమాన్యాలు స్కూల్‌లోనే పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు ఏకంగా స్కూళ్లల్లోనే స్టాల్స్ ఏర్పాటు చేశారు. బుక్స్ మాత్రమే కాదు.. యూనిఫాం, టై, బెల్టులు తమ వద్దనే కొనాలని అంటున్నారు. దీంతో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, టై, బెల్టుల అమ్మకాలతో పాఠశాలలు దుకాణాలను మరిపిస్తున్నాయి.ప్రైవేటు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అంతేకాదు.. నర్సరీ మొదలుకొని పదో తరగతి వరకు స్టడీ మెటీరియల్, అదీ ఇదీ అంటూ వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిబంధనలను భేఖాతరు చేస్తున్నారు.

ఫీజులు పుల్లు.. వసతులు నిల్లు..

రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటు వంటి ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 25 నుంచి 50 వరకు విద్యార్థులను కూర్చొబెట్టి పాఠ్యాంశాలు బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరో వైపు కొన్ని పాఠశాలల్లో వందలాది విద్యార్థులుంటే టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు ఒకటి రెండు మాత్రమే ఉండటంతో క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.ఇక నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఫీజుల పట్టిక బహిరంగంగా ఉంచాలి..

కూలీ, నాలీ పనులు చేసుకొని పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు బహిరంగంగానే ఫీజుల వివరాలు నోటీసు బోర్డుపై అంటించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

దుకాణాల అవతారం ఎత్తిన పాఠశాలలు..

పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచే ప్రైవేటు పాఠశాలలు షాపులుగా మారా యనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠ శాల ప్రారంభం నుంచి విద్యార్థుల స్టడీ మెటీరియల్ కొనాలనే ఉపాధ్యాయుల ఒత్తి డితో తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతన్నారు. ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాఠ్యాంశాలు మొదలుపెట్టాల్సిన ఉపాధ్యాయులు టై, బెల్టులు, యూనిఫాం, షూ, స్టడీ మెటీరియల్ తప్పని సరని చెప్పటంతో విద్యార్థులు తల్లిదండ్రుల పై ఆర్థికభారంతో సతమతమవుతున్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అనేక సమస్యలు ఉన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని పలువురు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఇప్పటికీ రేకుల షెడ్‌లోనే కొనసాగుతున్నాయి. అధిక శాతం ప్రైవేట్ పాఠశాలలకు ఆటస్థలం కానీ కనీస మౌలిక వసతులు కానీ లేవు.. మరి ఏ విధంగా వారికి అనుమతులు వస్తున్నాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది.? ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేటు పాఠశాలలు రేకుల షెడ్ లోని నడుస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తు కాగా పుస్తకాలు యూనిఫామ్ పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా దోపిడీ చేస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థి నుంచి తరగతులను బట్టి పుస్తకాల కోసం మూడు వేల రూపాయలు నుంచి యూనిఫామ్ టై అనే వంకలతో సుమారుగా 12వేలు రూపాయల వరకు వసూలు చేస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆయా పాఠశాలల విద్యార్థుల నుంచి ప్రభుత్వం ప్రకటించిన ధరల ప్రకారం పుస్తకాలకు వసూలు చేయడం లేదు. విద్యార్థులు లెక్క ప్రకారం చలానా కడితే విద్యాశాఖ పుస్తకాలను అందజేస్తుంది. ప్రభుత్వం అతి తక్కువ ధరలను పుస్తకాలను సరఫరా చేస్తుండగా ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూలు చేయడం పట్ల తల్లిదండ్రులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం

- స్త్రీ నిధి పసుపు కుంకుమ వైఎస్ఆర్ క్రాంతి నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్: రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా సంఘాల మహిళలకు పారదర్శకంగా సులభతరంగా నిధులు ఉపయోగించడానికి ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రకటించడాన్ని ఏపీ ఆర్పీల అసోసియేషన్ ఎఐటియుసి గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లా హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక హెచిమిన్ భవన్ యందు ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి. సుబ్బరాయుడు సమక్షంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ గత వైకాపా పరిపాలన కాలంలో డ్వాక్రా సంఘాల నిర్వహణలో రాజకీయ జోక్యం పెరిగిపోయి కొంతమంది సిబ్బంది చేతివాటం అధికారులు పర్యవేక్షణ లోపం మూలంగా స్త్రీనిది వైయస్సార్ క్రాంతి రుణాలపై అక్రమాలు విచారణ జరపాలని రాష్ట్రవ్యాప్తంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలను జిల్లాలో నిష్పక్షపాతంగా

విచారణను నిర్వహించాలని కోరారు. 2019 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు పసుపు కుంకుమ పేరిట విడుదల చేసిన నిధులు మరియాపురం లింగాల తదితర ప్రాంతాలలోని కొంతమంది డ్వాక్రా సంఘాల గ్రూపులకు జమ చేయకుండా పక్కదారి పట్టించి వాడుకున్న సంఘటనలు ఉన్నాయని వాటిపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కొంతమంది సేర్ఫ్ లో పనిచేస్తున్న అధికారులు సంవత్సరాలు తరబడి ఒకే ప్రాంతంలో తిష్టవేసి విధులు నిర్వహిస్తూ డ్వాక్రా సంఘాల గ్రూపులపై ఆధిపత్యం చేస్తూ ఆర్పీలను బలిపశువులను చేస్తూ స్త్రీనిధి నిధులు డ్వాక్రా గ్రూపు సంఘాల బ్యాంకు లోన్ల నిధులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని అలాంటి వారిపై విచారణ జరిపించి కేసులు నమోదు చేసి శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలనీ, 10 లక్షల రూపాయల సాధారణ బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, వేతనాలు వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, అర్పిలందరికీ గుర్తింపు కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వాలనీ కోరారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-రాయచోటి:

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 23న సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలను జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అవసరం లేకుండా మీకోసం. ఏపీ.జిఓవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల సమాచారాన్ని 1100 నెంబర్‌ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కార్యకర్తలందరూ కలిసికట్టుగా పని చేయాలి

- వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాలివీటి విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీ బలోపేతం చేయాలని మాజీ ఎంపీపీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డి లు అన్నారు ఆదివారం విజయభాస్కర్ రెడ్డి, అతిథి గృహంలో ఏర్పాటు చేసిన వైసీపీ పార్టీ రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గా బీసీ నాయకులు మోడెమ్.నాగభూషణం నియమితులు అయినందుకు నాగభూషణం వారికి పూలమాల సేవలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... వైఎస్ఆర్సిపి రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శిగా మోడెం నాగభూషణం ని నియమిస్తూ వైసీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో నియమించారన్నారు అదేవిధంగా నాగభూషణం గత 40 సంవత్సరాల నుండి రాజకీయ అనుభవం బాగా ఉన్నదని ఆయన పార్టీకి ఎన్నో సేవలు చేసినందుకు పదవి ఇవ్వడం జరిగిందన్నారు అనంతరం వీరనాగిరెడ్డి మాట్లాడుతూ సేవలు గుర్తించి పదవి దక్కినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మోడెమ్. నాగభూషణం తన నియామకానికి సహకరించినటువంటి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి



అమరనాథ్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డికి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, వీరబల్లి మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాలివీటి విజయ భాస్కర్ రెడ్డికి, మండల ఎంపీపీ రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డికి, వీరబల్లి మండల వైసీపీ నాయకులు రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి గాలివీటి వీరనాగిరెడ్డికి, రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు గాలివీటి విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి)కి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గాలివీటి. వివేకానంద రెడ్డికి, వీరబల్లి మండలం వైసీపీ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రాజు (మణి రాజు)కి, మండల నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం చేస్తాం: సిపిఐ

విశాలాంధ్ర–మైదుకూరు: పేదలకు ఇళ్ల స్థలాలు భూములు దక్కేవరకు పోరాటాలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిలుపు మైదుకూరు రూరల్ మండల మహాసభ జీవి సత్రం కేరళ హై స్కూల్ నందు సిపిఐ నాయకులు ఎస్. షావలి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా పేదలు పేదలుగానే పుడుతూ, పేదలుగానే మరణిస్తున్నారని, తల దాచుకోవడానికి 2 సెంట్ల ఇంటి స్థలానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి తప్ప ఇంటి స్థలాలు దక్కలేదని, బలవంతుడు ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తుంటే పాలక ప్రభుత్వాలు, రెవిన్యూ అధికారులు కళ్ళు ఉండి కూడా చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, పేద ప్రజలు కూడా భూ పోరాటాలకు సిద్ధమై ఇంటి స్థలాలు, భూములను సాధించుకోవాలని మాట్లాడారు. సిపిఐ మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి పి. శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల హామీలుగా పథకాల పేరుతో వరాలు కురిపించి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీల అమలుపట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైన సూపర్ సిక్స్ పథకాలను పేద ప్రజలకు అందించాలని, అధికారంలోకి రావడానికి ముందు చెప్పిన విధంగా పట్టణ ప్రాంతాలలో అర్హులైన పేదలకు 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, మైదుకూరు మండలంలో వందలాది ఎకరాలు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు 1 హెక్టార్ వంతున ఇవ్వాలని, ప్రభుత్వం గాని, అధికారులు గాని ఆ వైపున పనిచేయకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నేతృత్వంలో పేద ప్రజలు భూ పోరాటాలకు సిద్ధం కావాలని వారు మాట్లాడారు. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి. పేరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్. బాలసుబ్బయ్య, మహిళా సమైక్య నాయకురాలు విజయమ్మ, నాయకులు, కార్యకర్తలు విజయరావు, నాగిరెడ్డి, లక్ష్మయ్య, దేవదానం, శ్రీనివాసులు, లక్ష్మీదేవి, కిట్టమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

భార్గవ మరణం చాలా బాధాకరం

విశాలాంధ్ర–జమ్మలమడుగు: మైలవరం మండలం దొమ్మర నంద్యాల శాంతినికేతన్ ఓరియంటల్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భార్గవ ఆకస్మిక మరణం చాలా బాధాకరం అని ఎస్టియు నాయకులు తెలిపారు, కడప జిల్లా లోనే ప్రాథమిక పాఠశాలలో అత్యదిక విద్యార్థులు ఉన్న పాఠశాల అని, ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనబరచేవారని, దొమ్మర నంద్యాలలో అయ్యగారి బడి అంటే మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్న పాఠశాల అని, అటువంటి పాఠశాల కు భార్గవ ప్రధానోపాధ్యాయులుగా విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సమావేశంలో ఎస్టియు నాయకులు గురుకుమార్, ప్రతాప రెడ్డి, కుండా భాస్కర్, మహమ్మద్ గౌస్, రంగేశ్వరరెడ్డి, పార్థసారథి, సంజీవరాయుడు, శివరాం, ప్రసాద్, శివరామిరెడ్డి, వెంకటేష్, పెద్దముడియం మండల విద్యాశాఖ అధికారి చౌడయ్య, ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి, శివశంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి సహ చట్టంపై అవగాహనా సదస్సులు

విశాలాంధ్ర–యర్రగుంట్ల: స్థానిక పురపాలి క పరిధిలో ఈ నెల 24వ తేదీ మంగళ వారం నుండి సమాచార హక్కు చట్టం-2005పై (ఆర్‌టీఐ యాక్టు) అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. 24న ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయం, సాయంత్రం 4 గంటలకు రాణివనం వీధిలోని 1వ వార్డు సచివాలయంలో కార్యక్రమం కొనసాగుతుందని కమీషనర్ అన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు ప్రతి రోజు ఆయా సచివాలయాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు శేషఫణి వివరించారు. ప్రజలు సదస్సుల్లో పాల్గొని సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవడం ద్వారా తమకు అవసరమైన సమాచారాన్ని పొందాలని కమీషనర్ సూచించారు.

యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర–జమ్మలమడుగు: ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల భృతిని తక్షణం చంద్రబాబు సర్కార్ అందించాలని వైసీపీ సీనియర్ నాయకులు పోన్నపు రెడ్డి, గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వైసీపీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్లను వైసీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై నిరసన గళం విప్పేందుకు సిద్ధమవుతుందన్నారు. ఈనెల 23వ తేదీ సోమవారం వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సంజామల రఘునాథ్ రెడ్డి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వంగల రాఘవేంద్రారెడ్డి, జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ నెంబర్ కిరణ్ కుమార్, పెద్దమోడియం మండల యువజన విభాగం అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వంతో భవిష్యత్‌కు భరోసా

- కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్

విశాలాంధ్ర–యర్రగుంట్ల: జనసేన పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించడం ద్వారా సదరు వ్యక్తులు తమ భవిష్యత్‌కు భరోసా పొందాలని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన పలువురికి సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నిబద్ధతతో పార్టీ కోసం శ్రమించే వారికి భవిష్యత్‌లో తప్పక న్యాయం జరుగుతుందని ఆయన వివరించారు. సభ్యత్వం ఉన్న వారు ప్రమాదవశాత్తు గాయపడిన, మృతి చెందిన సందర్భాలలో పార్టీ ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందిస్తుందని జగదీష్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పుకొచ్చారు.

దూదేకుల కార్పొరేషన్ హామీ అమలు చేయాలి

- దూదేకుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిడాల సిద్దయ్య

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: బిసి డిక్లరేషన్లో పేర్కొన్న విధంగా దూదేకుల కార్పొరేషన్‌కింద రూ.100కోట్లు ఇస్తామనే హామీని కూటమి సర్కారు అమలుచేయాలని దూదేకుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిడాల సిద్ధయ్య పేర్కొన్నారు. ఆదివారం కడప పట్టణం శంకరాపురంలో నిమస్తాన్ కోచింగ్ సెంటర్లో దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూదేకుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయ, పోలీస్, రెవెన్యూ రంగాల్లోఅవసరమైన సహాయం చేస్తామని తెలిపారు. దీంతోపాటు ఆర్థికంగా వెనుకబడిన దూదేకుల పిల్లలను దత్తత తీసుకోవాలన్నారు. ఇప్పటికే చాలామంది తెలివైన దూదేకుల పిల్లలు ఆర్థిక స్తోమత లేని కారణంగా ఉన్నతస్థానాలకు చేరుకోలేకపోవడం బాధాకంమని తెలిపారు. అనంతరం దూదేకుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సుంకేసుల ఖాదర్భషా మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలో బిసి డిక్లరేషన్లో భాగంగా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్త బిసి డిక్లరేషన్లో భాగంగా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, రూ.100 కోట్లు నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మైనార్టీ ముస్లిములకు వర్తించే రుణాలన్నీ దూదేకులకు వర్తింపజేయాలన్నారు. దూదేకుల ముస్లిమ్, నూర్బాషా ముస్లిగ్గా పేర్కొంటూ జీవో తెస్తామన్న హామీ, జనగణ నలో నూర్బాషాలను, ముస్లిములను వేర్వేరుగా గుర్తింపు, మైనార్టీ హోదాగా ఉన్న సర్క్యులర్ జీవోగా మార్పు, కోర్టులో ఉన్న ఓబిసి 4.5 శాతం రిజర్వేషన్ అమలు ప్రక్రియ వేగవంతం, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు ద్వారా రుణాల మంజూరు వంటి హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గ జిల్లా అధ్యక్షులుగా ఫయాజ్బాషా, పీరయ్యతో సహా బాషా, మస్తాన్ సహా పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డు టీచర్ సుభాన్, మహ్మద్, పీరయ్యతోపాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంపిని సన్మానించిన ట్రేడ్ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర–రైల్వేకోడూరు: రాజంపేట పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ హెంశాఖ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి ఆదివారం కోడూరు వైసీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపికి వైసీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పల శంకరయ్య శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు.మీ అబిమానాన్ని మరవలేను గుర్తించుకుంటాను,ఈ సారి పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని కోరారు.

వైసీపీ నేతలకు మనోహర్ రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర–పులివెందుల: పట్టణంలోని పలు వార్డులోని వైసీపీ నాయకులను పులివెందుల మున్సిపల్ ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, లు ఆదివారం వారి వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. పులివెందుల మాజీ కౌన్సిలర్ నూరుల్లా ఈ మధ్యనే కారు ప్రమాదంలో గాయాలు కావడంతో ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నూరుల్లా నివాసానికి వెళ్లి వారు. పరామర్శించారు. వైసీపీ నాయకుడు, 20వ వార్డు కౌన్సిలర్ భర్త అయిన నర్సారెడ్డి ఈమధ్య రెండు మోకాళ్లు ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుండగా మీరు ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అలాగే క్రిస్టియన్ లైన్‌లో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన రత్నం(65) కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక స్పృహ గల రచయిత సత్తార్ ఫైజీ

- ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: సత్తార్ ఫైజీ నేటి సమాజానికి అనుగుణంగా సామాజిక స్పృహ గల అంశాలనే తీసుకొని రచనలు చేస్తున్నారని, ప్రస్తుతం ఉర్దూ భాష పరిరక్షణకు,ఉర్దూ భాష అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న 36 మంది ఉర్దూ కవుల జీవిత విశేషాలను సంక్షిప్తంగా పరిచయం చేస్తూ 'ఉర్దూ హృదయం లో తెలుగు స్వరం' అనే విశిష్ట గ్రంథాన్ని వెలువరించడం అభినందనీయమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివారం రాయలసీమ ఉర్దూ రచయితల సమైక్య ఆధ్వర్యంలో కడప నగరం సెవెన్ రోడ్స్ ద్వారకా టవర్స్ అకాడమీ కాన్ఫరెన్స్ హాల్లో సత్తార్ ఫైజీ రచించిన ఉర్దూ హృదయం లో తెలుగు స్వరం అనే పుస్తకావిష్కరణ జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా, సమీక్షకునిగా విచ్చేసిన మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కవిగా,రచయితగా, అనువాదకుని గా పరిశోధకునిగా, నటునిగా బహుముఖ ప్రజ్ఞను కనపరుస్తున్న సత్తార్ ఫైజి ఈ గ్రంథంలో ఉర్దూ భాష ఔన్నత్యానికి, అభివృద్ధికి, పరిరక్షణకు కృషి చేస్తున్న విశ్వవిద్యాలయ ఆచార్యులు, కవులు, కళాకారులు, రచయితలు,విద్యావేత్తలు, భాషావేత్తలు, పరిశోధకులు మొదలైన వారి జీవిత విశేషాలను, వారి రచనలను పరిశోధనా దృక్పథంతో రాశారన్నారు. అధ్యక్షులుగా వ్యవహరించిన ఆచార్య ఖాసిం అలీ ఖాన్ మాట్లాడుతూ సత్తార్ ఫైజీ గతంలో పిల్లల ప్రపంచం,ఉర్దూ సాహిత్య నవరత్నాలు, భక్తి - ముక్తి అనే గ్రంథాలు రాశారని జిల్లాలో కవిగా రచయితగా ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ సలీం భాష సత్తార్ ఫైజీ ఉర్దూ భాషకు చేస్తున్న సేవ గురించి కవిత రూపంలో గానం చేశారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన అమీర్ బాబు మాట్లాడుతూ సత్తార్ ఫైజీ గత 30 సంవత్సరాలుగా ఎన్నో ఉర్దూ కవి సమ్మేళనాలు, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,

ఉపాధ్యా యునిగా విద్యార్థులను భావి భారత పౌరు లుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. గౌరవ అతి థులు రఘునాథరెడ్డి, నాసర్ భాష, రజాక్ సాబ్, ఇప్తే ఖార్ జమాల్, ఉర్దూ కవులు సయీద్ ఖాన్, మహమూద్ షాహిద్, అన్వర్ హాది, సర్దార్ సాహిర్, మహబూబ్ ఖాన్,

ఉపాధ్యాయులు డాక్టర్ వసీవుల్లా భుక్తియారి, డాక్టర్ ఖాజా పీర్, గునిశెట్టి శ్రీనివాసులు, అబ్దుల్ ఖాదర్ ఖాన్ లాజక్, అహమ్మద్, అతావుల్లా అక్తర్, గౌస్ ఖాన్, ఆరిఫ్ మొదలైన వారు సత్తార్ ఫైజీ ప్రతిభా విశేషాలను కొనియాడారు. రచయిత సత్తార్ ఫైజీని వైయస్సార్, జిల్లా రచయితల సంఘం వారు, ఆయన అభిమానులు ఘనంగా సన్మానించారు. సత్తార్ ఫైజీ స్పందిస్తూ ఉర్దూ కవుల, రచయితల, పరిశోధకుల, విమర్శకుల, ఉత్తమ ఉపాధ్యాయుల సేవల గురించి ఉర్దూ హృదయములో తెలుగు స్వరం గ్రంథాన్ని తెలుగు వారికి పరిచయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో సత్తార్ ఫైజీ స్నేహితులు, బంధువులు, ఉర్దూ భాషా ప్రేమికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై పనులు పరిశీలించిన పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై జరుగుతున్న అభివృద్ధి పనులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదివారం పరిశీలించారు. తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం జంక్షన్‌లో నేషనల్ హైవే అధికారులు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే, పనులు కొనసాగుతున్న సమయంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండ చూడాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

పలు మండలాల్లో పర్యటించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-చౌడేపల్లి : పుంగనూరు నియోజకవర్గంలోని, సదుం, సోమల,చౌడేపల్లి, పుంగనూరు మండలాల్లో ఆదివారం మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుగా మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం ఆయన మండలాల్లోని నాయకులతో సమావేశమై రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సూచించారు. పుదిపట్ల పంచాయతీలో తిరుమనపల్లి శివశంకర్ నివాసం నందు నూతన వధూవరును ఆశీర్వదించారు. అనంతరం పుంగనూరు మున్సిపాలిటీలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో దాదాపు 75 శాతం రైతులు వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు జగన్మోహన్ రెడ్డి వెళుతుంటే వైసీపీ నాయకులను కూటమి ప్రభుత్వం వేధిస్తున్నారు ఫైర్ అయ్యారు. గిట్టుబాట ధర లేకుండా రైతులు అవస్థలు పడుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టించుకోవటం లేదని మాజీ మంత్రి పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, జడ్పిటిసి దామోదర్ రాజు, మాజీ ఎంపీపీలు అంజిబాబు, రూపినమ్మ,వైస్ ఎంపీపీలు నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,మాజీ సింగల్ విండు చైర్మన్ రవిచంద్ర జగడం పద్మనాభ రెడ్డి రెడ్డి,పి.వాచ్.సి. మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్ యువ నాయకుడు మిద్దింటి కిషోర్. మండలాల్లోని ఎంపీటీసీలు, సర్పంచులు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోబాటు విలువలు నేర్పాలి

విశాలాంధ్ర-పలమనేరు: విద్యార్థులకు చదువుతోబాటు విలువలు కూడా నేర్పినప్పుడు ఉన్నత వ్యక్తిత్వం అలవడుతుందని సర్వ శిక్షా అభియాన్ ఎ. పి.సి. మద్దిపట్ల వెంకట రమణ అన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పైనేని తులసినాథం నాయుడు ముద్రించిన 'జ్ఞాన దీపాలు' పుస్తకాలను ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి పిల్లలకు మంచి విలువలను "నేర్పడానికి జ్ఞానదీపాలు' పుస్తకం బాగా ఉపయోగపడు తుందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఉచితంగా అందించడానికి కృషి చేస్తున్న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప అభినందనీయులన్నారు. ఈ కార్యక్ర మంలో జయప్రకాష్ నాయుడు, పైనేని మురళి, మధు, చాణుక్య తదితరులు పాల్గొన్నారు.

'సహకారం' మాకొద్దు

సొసైటీలకు రైతులు గుడ్ బై
ఖాతాలు రద్దు చేసుకుంటున్నవైనం
మోయలేని భారంగా సహకారాలు
నిబంధనలకువిరుద్ధంగా భారీగా వసూళ్లు

విశాలాంధ్ర- అట్లూరు: స్టాంపు డ్యూటీ రూ.1500.. బాండుకు రూ.1500.. రూ.3 లక్షల రుణానికి రూ.30 వేల షేర్ ధనం... రుణం రద్దు కోసం రూ.4500 చెల్లింపు.. ఇవే కాక రుణం కోసం బ్యాంకుల చుట్టూ పలుసార్లు ప్రదక్షిణ చేయడం. ఆ పత్రాలు ఈ పత్రాలు వ్యయం అదనం. ఇది సహకార సంఘాలలో రుణం తీసుకునే రైతులపై పడుతున్న భారం. ప్రైవేట్ వడ్డీ వ్యాపారం నుంచి రైతులకు రక్షణ కోసం ఏర్పాటు అయిన సహకార సంఘాలు అందు కు పూర్తి విరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. రుణాలకు పడే భారాన్ని భరించలేక సహకార సంఘాలకు రైతులు గుడ్ బై చెప్పేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో 72 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు ఆకస్మికంగా బయటకి వెళ్లాలని చూస్తున్నారు. నాలుగైదు ఏళ్లుగా ఈ సంఖ్య క్రమేపి పెరుగుతూ వస్తుంది. ఇందుకు కారణం ఆరా తీస్తే.. గతంలో ఎన్నడూ లేని విధంగా సొసైటీలలో రైతులకు ఇచ్చే రుణాలపై ఎడాపెడా ఫీజులు వసూలు చేయడమేనని తెలుస్తోంది. వ్యవసాయ రుణాల మంజూరు విషయంలో స్టాంప్ డ్యూటీ, బాండ్, షేర్ ధనం ఇలా వివిధ రకాల పేర్లతో రైతులు పై అదనపు భారాన్ని వేయడమే ప్రస్తుత పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితులలో రుణాల నిమిత్తం చెల్లించే ఫీజుల భారాన్ని మోయలేక రైతులు సొసైటీలకు గుడ్ బై చెప్పేస్తున్నారు. వందల సంఖ్యలో రైతులు ఖాతాలు రద్దు చేసుకుంటే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల మనుగడ కష్టమేనని పలువురు అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే సుమారు 20 శాతం పైగా సహకార పరపతి సంఘాలు తీవ్ర నష్టాలలో ఉన్నాయి. ఒకేసారి వందలాది మంది రైతులు బయటకు వెళితే మిగిలిన సొసైటీలు కూడా ఇదే బాట పట్టాల్సి వస్తుంది.

జీవో కు జగన్ పాతర..

సహకార పరపతి సంఘాల ద్వారా రైతులు తీసుకునే రుణాలకు స్టాంపు డ్యూటీ వసూలు చేయవద్దని 1982లో జీవో నెంబర్ 472ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆ జీవోను అమలు చేస్తూ వచ్చాయి. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో కు పాతర పడింది. సహకార సంఘాల ద్వారా రైతులు తీసుకునే రుణాలకు 0.5 శాతం స్టాంప్ డ్యూటీ వసూలు చేయడం ప్రారంభించారు. రూ.3 లక్షల రుణానికి రూ.1500 వరకు చలానా కట్టిస్తున్నారు. గతంలో రుణం పొందేందుకు అవసరమైన బాండ్ కు కూడా ఏ విధమైన ఫీజులు వసూలు చేయలేదు. గత ప్రభుత్వం బాండ్ కు రూ.1500 ఫీజుగా నిర్ణయించింది. సహకార సంఘాలలో రైతులు తీసుకున్న రుణాన్ని రద్దు చేసుకునే సమయంలో కూడా ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి వస్తుంది. కొన్ని సంఘాలలో అయితే అంతకంటే ఎక్కువ ఖర్చవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇన్ని విధాలా ఖర్చు ఉండటం వల్ల రైతులపై ఎక్కువ భారం పడుతుంది. ఫీజులు, ఇతర ఖర్చులను లెక్కిస్తే తీసుకున్న రుణానికి వడ్డీ ఎక్కువగానే పడుతున్నట్లు అర్థం అవుతుంది.

రైతుపై భారం తగ్గించాలి

సహకార పరపతి సంఘాలలో రుణాలు పొందడానికి రైతులు చాలా భారం భరిస్తున్న మాట వాస్తవమే. ఇప్పటికైనా రైతుల పై పడే భారాన్ని తగ్గిస్తే బాగుంటుంది. దానివల్ల సొసైటీల మనుగడకు కూడా ఇబ్బంది కలగదు. రైతులు బయటికి వెళ్లిపోతే ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రభుత్వం రైతులపై భారం లేకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలి.

మామిడి రైతుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వానికి కనబడలేదా

గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్లపైనే అగచాట్లు పడుతుంటే ప్రభుత్వ చర్యలు ఎక్కడ...?
వ్యవసాయ మంత్రి జిల్లాలో ఎనిమిది రూపాయలు కొనుగోలు చేయాలన్న ఎక్కడ అమలుకాని వైనం
రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మేలు చేయకపోతే ఉద్యమాలు చేపడతాం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యదర్శి

విశాలాంధ్ర- పుత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల ఆవేదన, బాధలు రోజురోజుకు తీవ్రతరమైపోతున్నాయి, మామిడి రైతుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వం అసలు పట్టించుకోలేదని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ క్రియాశీలకకార్యదర్శి రాకేష్ కిరణ్ ఆవేదన. ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాలోరైతులు కష్టాలు పడుతున్నారని, సంవత్సరం కాలం పాటు కష్టం శ్రమించి అప్పుచేసి పెట్టుబడి పెట్టి మామిడి పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేక కొనుగోలు చేసేవారు లేక అన్నదాత కన్నీరు పెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 8+4 పేరుకే చెప్పిన ఎక్కడ అమలు కాలేదని మండిపడ్డారు. పరిశ్రమ వద్ద దాదాపు మూడు కిలోమీటర్ల మేర రైతులు మామిడికాయలతో ట్రాక్టర్లలో నాలుగు రోజులుగా వేచి చూస్తున్నా ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు బడా బాబులకి ఫోన్ ద్వారా టోకెన్ సిస్టంతో పర్మినెంట్ అందిస్తున్నారు సామాన్య రైతులు కౌవులు రైతులు వారు పండించే మామిడి కాయలు గిట్టుబాటు ధర లేక ఓకే ఎత్తయితే మరోపక్క రైతులు మామిడి ఫ్యాక్టరీలు వద్ద ఆగసాట్లు పడుతున్నారు ఇకనైనా రైతులకి న్యాయం జరగకపోతే ఫ్యాక్టరీల వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు

భూమి తగాదాలు తీరేదెలా?

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయితీ శెట్టిపల్లికి చెందిన రమాదేవి, లక్కనపల్లి పంచాయతీ చిక్కనపల్లి గ్రామానికి చెందిన రెండెకరాల 72 సెంట్ల డీకేటి భూమి తనదని ఆ భూమిని తెలుగుదేశం నాయకుడు నాగరాజు నాయుడు ద్వారా వేరే వాళ్ళు స్వాధీనం చేసుకున్నారని, సంబంధిత భూమి ఐదు సంవత్సరాలకు పూర్వం పాస్ బుక్కు డి పట్టా వన్ బి తమ పేరు పైన ఉన్నదని, ఈ భూమిని తమకు అప్పగించాల్సిందిగా ప్రసార మాధ్యమాల్లో వ్యక్తపరచడం జరిగినది. దీనికి ప్రతిగా శుక్రవారం చిక్కనపల్లి గ్రామం లక్కనపల్లి పంచాయతీకి చెందిన మునస్వామి ఆయన భార్య భారతి మండల కేంద్రంలోని శేషాద్రి స్వామి గుడి వద్ద తమ గ్రామ పెద్దలు రైతులతో సమావేశమై,సంబంధిత భూమి తమ తాతల కాలం నుండి తమ ఆధీనంలోనే ఉందని,పట్టా పాస్ పుస్తకాలు కూడా తమపైనే ఉన్నవని, మేము ఎస్టి కులానికి చెందిన వారమని, ఆ ప్రదేశంలో 40 సంవత్సరాల నుండి షెడ్డును నిర్మించుకొని కాపురం కూడా ఉంటున్నామని, గత హయాంలో ఉన్నటువంటి పార్టీ నాయకులను అడ్డం పెట్టుకొని ఆ నాయకుల అండదండలతో రమాదేవి దొంగ పట్టాలను సృష్టించి ఐదు సంవత్సరాలు తమని ఇబ్బంది పెట్టిందని,ఈ విషయమై తమ పంచాయితీకి చెందిన ప్రజలే కాక బేలుపల్లి పంచాయతీకి చెందిన నాయకులు ప్రజలు కూడా అది తమ భూమే అని నిర్ధారించడం జరిగినదని,ఇందుమూలముగా మండల తహసిల్దారు రెవెన్యూ అధికారులు తమకు పట్ట మంజూరు చేయడం జరిగినదని తెలియజేశారు. ఇందులో తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగరాజు నాయుడుకి ఎటువంటి సంబంధం లేదని ఆయన పై బురద చల్లే క్రమంలోనే రమాదేవి ప్రచారమాధ్యమాలలో ఆవేదన వ్యక్తం చేయడం జరిగినదని, ఈ సందర్భంగా తెలియజేశారు. మండలంలో ఇటువంటి సమస్యలు అనేకంగా ఉన్నాయి. ఈ సమస్యను మండల రెవెన్యూ అధికారులు ఏ విధంగా పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే.

బోయకొండ ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలం లోని ప్రముఖ శక్తి క్షేత్రం మైన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు కిటకిటలాడారు రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడులో నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు బోయకొండకు తరలివచ్చారు దీంతో బోయకొండ భక్త జనసంద్రమైంది.

రానున్నది జగన్ ప్రభుత్వమే :మాజీ ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర- పీలేరు: వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని అధికారం చేపడుతుందని పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పీలేరుకు విచ్చేసిన ఆయనకు పీలేరు లోని వైసీపీ ముఖ్య నాయకులు సంయుక్తంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా కూడా సంక్షేమాన్ని అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనకు విస్తు పోతున్నారని తమ నాయకుడు అధినేత జగన్మోహన్ రెడ్డి ఎక్కడ వెళ్లిన ఆదరణ పెరిగిపోతున్నదని, ప్రజలువేలాదిగా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని తెలిపారు.సంక్షేమానికి అభివృద్ధికి పెట్టింది పేరు వైసీపీ అని ఈ విషయం రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసునని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల సృష్టి కర్త జగన్మోహనరెడ్డి వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి మరో మారు సీఎంగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి సంక్షేమ పథకాలు,అభివృద్ధి పరుగులు తీస్తోందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు.

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని

ఆంధ్రప్రదేశ్ కు తరలించాలి

-తెలంగాణలో నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి
-రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్. తులసిరెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-వేంపల్లి: కృష్ణా నది యాజమాన్య బోర్డ్ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ కు తరలించాలని అలాగే కృష్ణా నదిపై తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న అక్కమ్మ ప్రాజెక్టులను అడ్డుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి లో ఆదివారం ఆయన కృష్ణా జలాల విషయమై భౌగోళిక చిత్రపటం ద్వారా మీడియాకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశం కానుంది అన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై రెండు అంశాలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని హైదారాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు తరలించాలి. విభజన చట్టంలో సెక్షన్ 85, సబ్ సెక్షన్1 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల లోపల కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలన్నారు. కానీ 11 సంవత్సరాలైనా తెలంగాణ రాష్ట్రంలోని హైద్రాబాద్ లో ఉండడం శోచనీయమన్నారు. ఈ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో శ్రీశైలంలో గానీ, కర్నూలులో ఏర్పాటు చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోర్డు పై 27వ తేదీ సమావేశంలో ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు లేకుండా, కేంద్ర జలసంఘం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఎగువనా ఉన్న తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా శ్రీశైలం రిజర్వాయర్ నుండి 90 టీఎంసీ లు ఎత్తిపోసే విధంగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును, 30 టిఎంసి లు ఎత్తి పోసే విధంగా డిండి ప్రాజెక్టును నిర్మిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే దిగువ నా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్, వెలిగొండ, హంద్రనీవా, తెలుగుగంగ, గాలేరునగరి, ఎస్సార్ బీసీ ప్రాజెక్టులకు నీరు అందక 48 లక్షల ఎకరాల సాగు భూమి, బీడు భూమిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల తాగునీటికి కటకట ఏర్పడుతుందని. పరిశ్రమలకు నీరు అందదన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదశ్ థార్ ఎడారి అవుతుందని తేల్చి చెప్పారు. కాబట్టీ 27వ తేదీ జరగబోయే సమావేశంలో తెలంగాణ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థవంతంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున సూచిస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

చట్టాలపై అవగాహనతో న్యాయ సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర-కొండాపురం: చట్టాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఓబన్నపేట కమ్యూనిటీ హాల్ నందు జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.భార్గవి అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓబన్నపేట మాజీ సర్పంచ్ పి.మునికుమారి, నాగేశ్వరరెడ్డి దంపతులు పూల బొకే తో స్వాగతం పలికారు. అనంతరం సమావేశం లో జడ్జి మాట్లాడుతూ చట్టపరమైన అవగాహన అంటే చట్టాలు మరియు న్యాయవ్యవస్థ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ముఖ్యం గా ప్రజల్లో చైతన్యం రావడం వల్ల చాలా వరకు క్రిమినల్ కేసుల నమోదు బాగా తగ్గింది. కానీ చట్టాల పై అవగాహన లేకపోవడం వల్ల ఎక్కువగా సివిల్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. భూములు కొనుగోలు చేసేటప్పుడు వాటికి సంబందించిన పూర్తి పత్రాలు పరిశీలించి వారికి ఏ విధంగా అవి సంక్రమించాయో లింక్ డాకుమెంట్స్ పరిశీలించి అవసరమైతే న్యాయ సలహా తీసుకొని కొనుగోలు చేయాలని, సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు ఆడపిల్లలకు ఉమ్మడి ఆస్తిలో హక్కు ఉంటుందని, తల్లిదండ్రులు ఆడపిల్లలకు పెళ్లి చేసిన తర్వాత ఇక వారికి ఎలాంటి హక్కు ఉండదని భావిస్తారు. కానీ కొన్ని చోట్ల వారి భర్త చట్ట ప్రకారం ఆస్థిలో హక్కు ఉంటుందని న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడం జరుగుతుంది. దీనితో కుటుంబాల్లో విభేదాలు తలెత్తుతున్నాయి. కావున అమ్మాయి వివాహ సమయంలోనే హక్కు విడుదల పత్రాలు తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని అన్నారు. డి.కె. భూములు కొనుగోలు చేయరాదని, 18 సంవత్సరాలు దాటని అమ్మాయిలకు వివాహం చేయరాదని పేర్కొన్నారు. జులై 5 వ తేదీన జమ్మలమడుగు కోర్టు ఆవరణం లో జాతీయ లోక్అదాలత్ లో కక్షి దారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవచ్చని దీని ద్వారా మీరు చెల్లించిన కోర్టు, లాయర్ ఫీజు దరఖాస్తు చేసుకుంటే వెనక్కి అందచేస్తామని వివరించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు సి.సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగార్జున రెడ్డి లు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం వృద్ధాప్యంలో తల్లిదండ్రుల యోగక్షేమాలు పట్టించుకోకుండా వదిలేస్తే వారిద్వారా పిల్లలకు సంక్రమించిన ఆస్తులను తల్లిదండ్రుల ఫిర్యాదు ద్వారా తిరిగి వారికి ఇప్పించే అవకాశం చట్టంలో ఉందని, భర్తల ద్వారా నిరాధారణకు గురైన భార్యలు చట్టం ద్వారా న్యాయం పొందే అవకాశం ఉందని వివరించారు. బ్యాంకుల్లో కానీ వాహనాల కొనుగోలు సమయం లో కానీ జామీను ఇవ్వడం అనేది పెద్ద ప్రమాదకరం. అలాంటి కేసుల్లో చాలా మంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, ఏదైనా కేసులో ఒక వ్యక్తి ని అరెస్టు చేస్తే పోలీసులు 24 గంటల్లోపు న్యాయస్థానంలో హాజరు పరచాల్సి ఉంటుందని తెలియచేసారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ, సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి లు మాట్లాడుతూ ఏ సమస్యలు తలెత్తిన మొదటగా పోలీస్ వారే గుర్తొస్తారు. కానీ సివిల్ కేసులకు సంబందించిన విషయాల్లో శాంతి భద్రతల సమస్యలు లేకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించడం తప్ప పూర్తిగా జోక్యం చేసుకునే వీలు ఉండదని, పోలీసులు కూడా చట్టానికి లోబడే విధులు నిర్వర్తిస్తారని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు జ్యోతిరాణి, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర- పీలేరు: అఖిలభారత్ మాల సంఘాల జేఏసీ యువ నాయకుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశంలో జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ కె. వి పల్లి మండలం, గర్నిమిట్ట పంచాయతీ, మల్లారపు వాండ్ల పల్లె సమీపంలో నల్లగుట్ట క్రాస్ వద్ద గత ప్రభుత్వంలో దళితు లకు ఇండ్ల నిర్మాణం కొరకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయడంతో కొంతమంది దళి తులు ఇంటి నిర్మాణం కోసం పునాదులు వేసి ఆ కాలనీ ఆవరణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి గత మూడు సంవత్సరాల నుంచి అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారని, బుధవారం రాత్రి గుర్తుతెలియని కుల ఉన్మాదులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా కె. వి పల్లి మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడువేలును కొంతమంది దుండగులు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు వెంటనే దోషులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ధ్వంసమైన అంబేద్కర్ విగ్ర హం స్థానంలో కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని లేనిపక్షంలో త్వరలో రాష్ట్రస్థాయి లో ఉన్న కుల సంఘాల నాయకులతో సంప్రదించి చలో కె. వి. పల్లి పిలుపునిస్తామని ఆయన ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ నాయకులు గుర్రం నారాయణ, నక్క వెంకట్ రమణ, %దీ%. దామోదరం, సురేంద్ర, కోటపాటి రెడ్డమ్మ, ఊటుపల్లి రమణ, కొప్పు గంగులమ్మ, రామకృష్ణ , పాటూరు దామోదరం, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై బలవంతపు ఫీజుల వసూళ్లపై

తగిన చర్యలు తీసుకోవాలి

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు : ఆర్.టి.ఇ విద్యాహక్కు చట్టం - 2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం ఉచిత సీట్లు పొందిన విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ మదనపల్లి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు పీలేరు మండల విద్యా శాఖ అధికారి అయినటువంటి లోకేశ్వర్ రెడ్డికీ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ గత సంవత్సరం విద్యాహక్కు చట్టం (ఆర్.టి.ఇ) - 2009, సెక్షన్ 12(%×%) (సి) ప్రకారం ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచితంగా చేరిన విద్యార్థులకు 25% రిజర్వేషన్ కింద అడ్మిషన్లు కల్పించబడ్డాయి అని అయితే, కొంతమంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కట్టమని వేధిస్తున్నాయి అని తెలియజేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల తీరు ఆర్.టి.ఇ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయి అని అన్నారు. 2009లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఈ చట్టం లక్షలాది గిరిజన, దళిత, పేద విద్యార్థులకు ఒక వెలుగు చూపింది. కానీ ఇప్పుడు పాఠశాలల యాజమాన్యాల తప్పుదోవ చర్యల వల్ల ఆ లక్ష్యం భగ్నమవుతోంది అని అన్నారు. కావున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అటువంటి పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకొని ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా నిలవాలని ఎన్.ఎస్.యూ.ఐ తరపున విన్నవించుకున్నట్టు తెలియజేశారు. ఆర్.టి.ఇ కింద అడ్మిషన్ పొందిన విద్యార్థుల పేర్లు గుర్తించి, వారికి ఎటువంటి ఫీజులు విధించరాదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి డిమాండ్ విద్యాశాఖ అధికారుల ను డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధ్యత తప్పిన యాజమాన్యాలపై గుర్తింపు రద్దు చేసే వరకు కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

ఇబ్రహీం సాహెబ్‌కు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పుట్టపర్తి నారాయణ చార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయం నందు రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్‌కు ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు, జింకా సుబ్రమణ్యం, అడ్వకేట్ జగన్, పాఠకులు కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంధర్భంగా చదువుల బాబు మాట్లాడుతూ ఇబ్రహీం రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసినంత కాలం నిబద్ధత, నిజాయితీతో కరెక్ట్ సమయానికి బాల బాలికల గ్రంథాలయాన్ని పిర్వహించేవారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో కష్టపడి నిర్వహించేవారని అందువలన రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంకు మంచి పేరు ప్రతిష్టలు రావడం జరిగిందని అన్నారు. జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆయన రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసినంత కాలం ఎంతో నిజాయితీగా కరెక్టుగా విధులు నిర్వహించేవారని ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల అధికారిణి టి.తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోటా వేటర్ యంత్రంలో పడి రైతుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లె : పొలాన్ని చదును చేసే రోటోవేటర్ యంత్రంలో పడి రైతు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన ఆదివారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. బాధిత రైతు కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలం లోని కొత్తపల్లి కి చెందిన రైతు బయ్యారెడ్డి (38) రోటావేటర్ యంత్రంతో పొలాన్ని చదును చేస్తున్నాడు. ఈ సమయంలో యంత్రాన్ని ఆపి చెత్త తీస్తుండగా పొరపాటున యంత్రం ముందుకెళ్ళింది. దీంతో రైతు కాలు అందులో పడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని వెంటనే మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పరీక్షించిన వైద్యులు కాలు తీసేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగుళూరు కు రెఫర్ చేశారు. బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూములు విభజన చేసుకోండి: తహసిల్దార్

విశాలాంధ్ర-రామసముద్రం: రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాలలో రైతులు గా ఉన్నఅన్నదమ్ములుభూ విభజన చేసుకోవాలని రామసముద్రం తాసిల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలంటే భూమి ఎక్కువగా ఉంటే ప్రభుత్వం అనర్హులుగా గుర్తిస్తుందని చెప్పారు వెంటనే 50 రూపాయలు చెల్లించి రైతులు భూ విభజన చేసుకుంటే ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరుతుందని తెలిపారు ఈనెల 30 లోపు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతాపరెడ్డి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఎస్టీయు జమ్మలమడుగు రీజియన్ కన్వీనర్ గా ప్రతాపరెడ్డి సేవలు మరువలేనివని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గురుకుమా పేర్కొన్నారు. ఆదివారం జమ్మలమడుగు ఎస్టీయు రీజియన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాలలో రాష్ట్ర కమిటీ కన్వీనర్ కుండా భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గురుకుమార్ మాట్లాడుతూ ప్రతాపరెడ్డి తెలుగు పండితునిగా తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ, ఎస్టియు రీజియన్ కన్వీనర్గా ఉపాధ్యాయులకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు.ఆయన ప్రధానోపాధ్యాయునిగా పథోన్నతి పొందడం సంతోషదాయకం అని అన్నారు.రైల్వే కోడూరు మండలం బయనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బాగా రాణించాలని, అక్కడ కూడా అందరి మన్ననలు పొంద గలరని ఆకాంక్షించారు. పెద్దముడియం మండల విద్యాధికారి చౌడయ్య మాట్లాడుతూ ప్రతాప్ రెడ్డి తెలుగు పండితులు అయినా ప్రభుత్వ ఉత్తర్వుల పట్ల మంచి అవగాహన కలిగియున్నారని తెలిపారు.కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ఉన్నదని తద్వారా ఎందరో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు వారి యొక్క సర్వీస్ విషయంలో సహకరించారని కొనియాడారు. సమావేశంలో అధ్యక్షులు కుండా భాస్కర్, ప్రధానోపాధ్యాయులు రంగేశ్వర్ రెడ్డి ,నాగిరెడ్డి, శివశంకర్ ప్రసాద్,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి పరమేశ్వరయ్య ,జిల్లా సాంకేతిక కమిటీ కన్వీనర్ మహమ్మద్ గౌస్ దామోదర్ రెడ్డి,బాబా సర్, విశ్రాంత ఉపాధ్యాయులు పార్థసారథి తదితరులు ప్రసంగించారు. సమావేశంలో ఎస్టియు నాయకులు ఉపేంద్ర శివరాం, శివరామిరెడ్డి, గురుప్రసాద్, నర్సింహులు, వెంకటేష్, విశ్రాంత ఉపాధ్యాయులు సంజీవరాయుడు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు ఆదివారం వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు వారి సమస్యలు ప్రస్తావించగా వెంటనే సంబంధిత అధికారులు తో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు అందుబాటులో ఉన్న ముఖ్యమైన నాయకులతో సమావేశమై బద్వేల్ నియోజక వర్గ సమస్యలు,రాజకీయ అంశాలపై చర్చించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర పార్టీ సగర విభాగం అధ్యక్షుడు బంగారు శ్రీను,రాష్ట్ర బూత్ కన్వీనర్ల ప్రధాన కార్యదర్శి యద్దా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పోలి రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి,బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వర రెడ్డి,అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డి.ఎల్.డి.ఏ చైర్మన్ మాధవ్ రెడ్డి,యువజన విభాగం నాయకుడు సుధాకర్ రెడ్డి, నాయకులు రఘు,చరణ్ ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

ఫిజికల్ డాక్యుమెంటు విధానాన్ని అమలు చేయాలి-రాష్ట్ర జేఏసీ సభ్యులు గుంటి వేణుగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రిజిస్ట్రేషన్ బిల్లు 2025 లో పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్ల జాయింట్ యాక్షన్ (జేఏసీ) నాయకులు గుంటి వేణుగోపాల్, సీఎం కేశవులు, ఫరూక్, రియాజ్, దామోదర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పాత రిమ్స్ లోని బీసీ భవన్ నందు జరిగిన రాయలసీమజిల్లాల దస్తావేజు లేఖర్లు,స్టాంప్ వెండర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖలో ప్రవేశపెడుతున్న రిజిస్ట్రేషన్ బిల్లు -2025 గురించిఈనెల 25వ తేదీ వరకు ప్రజాభిప్రాయం సేకరణ తీసుకుని దేశవ్యాప్తంగా పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ విధానాన్ని తీసుకురావాలనె ప్రయత్నాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలలో కూటమినేతలు రిజిస్ట్రేషన్ శాఖలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ వ్యతిరేకించాలని దీనివలన ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి తద్వారా ఓట్లు సంపాదించుకొని గద్దెనెక్కిన కూటమి నేతలు మరల పేపర్ లెస్ రిజిస్ట్రేషన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. పేపర్ లెస్ రిజిస్ట్రేషన్లు అన్ని డిజిటల్ లాకర్ లో ఉంటాయని దీనివలన సైబర్ క్రైమ్ జరిగి ప్రజలు ఆస్తులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. కోట్లాది రూపాయలు హెచ్చించి కొనుగోలు చేసిన ఆస్తులకు లక్ష ల రూపాయలు ఖర్చుపెట్టి రిజిస్ట్రేషన్ చేసుకునేటువంటి కక్షిదారులకు ఆస్తుల యొక్క దస్తావేజులు చేతికి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ విధానం అమలు చేయడం వలన దేశవ్యాప్తంగా లక్షలాదిమంది దస్తావేజులేఖర్లు, స్టాంప్ వెండర్లు జీవనోపాధి కోల్పో తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రిజిస్ట్రేషన్ బిల్లు పైన పునరాలోచించి పేపర్ లేస్ విధానాన్ని ఉపసంహరించుకొని ఫిజికల్ డాక్యుమెంటు విధానాన్ని అమలు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో దాదాపుగా రెండు సంవత్సరకాలంగా నాన్ జ్యుడీషియల్ స్టాంపులు సప్లై చేయక పోవడంతో ప్రజలు, వెండర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ బిల్లులో పేపర్ లెస్ విధానాన్ని ఉపసంహ రించుకొని ఫిజికల్ డాక్యుమెంట్ విధానాన్ని అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో కె. ఓబులేసు యు.సంజీవ రాయుడు, సురేష్ కుమార్ రెడ్డి, బసవరాజు, రామసుబ్బయ్య, వై. సుబ్బరాయుడు, కె.రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి ,జమాల్దిన్, సిద్దు హుస్సేన్, రవిబాబు, దస్తావేజులేఖర్లు స్టాంపు వెండర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: ముఖ్యమంత్రి సహాయనిధి బాధితులకు అండగా నిలుస్తుందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు.ఆదివారం రాజంపేట టిడిపి కార్యాల యంలో బాధిత కుటుంబానికి చేయూత అందిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి తిరిగి గౌరవంగా జీవనం సాగించేలా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం అన్నం నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు 81,897 రూపాయల చెక్కును వారికి అందించడం జరిగినది. వారి కుటుంబ సభ్యులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకు రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాజంపేట టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా కలశ ప్రదర్శన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం కలశ ప్రదర్శన వైభవంగా నిర్వహించారు. గ్రామంలో వెలసిన శ్రీ సీతారామ ఆలయంలో వారం రోజులపాటు చేపట్టిన భాగవత సప్తాహం ముగింపు సందర్భంగా మహిళలు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భాగవతులకు మద్దూరు వెంకటరామిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం భగవద్గీత పుస్తకాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో దేవరకోన హరి హర క్షేత్రం అధ్యక్షులు వెన్నపూస నారాయణరెడ్డి, బాల వెంకటనారాయణ రెడ్డి, మూలి జయరామిరెడ్డి, దత్త రాజమునీంద్ర స్వామి, మీడియా ఇంచార్జ్ లు బాలకృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఎమ్ కిసాన్ మొత్తం ఎప్పుడొస్తుందో



విశాలాంధ్ర-తొండూరు: పిఎమ్ కిసాన్ పథకం కింద చెల్లించే మొత్తాన్ని రైతులు మోదీ లెక్క అని పిలుస్తారు. ఈ లెక్క ఎప్పుడిస్తోరో అంటూ రైతులు నిరీక్షిస్తున్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ బాధ్యతలు చేపట్టాక ఏటా రైతుల ఖాతాలో రూ. 6వేలు జమచేస్తారు. ఈ మొత్తాన్ని ఏడాదిలోపు మూడు విడతలుగా జమచేస్తారు. ప్రస్తుతం పిఎమ్ కిసాన్ రావాల్సి ఉంది. మే ఆఖరుకు జమచేస్తారని తెలిపారు. అయితే జూన్ 12వ తేదీన కూటమి ప్రభుత్వం చెల్లించే రైతు పెట్టుబడితో పాటు పిఎమ్ కిసాన్ మొత్తం కూడా జమవుతుందన్నారు. కానీ మరోసారి వాయిదా పడింది. ఎప్పుడిస్తారన్న విషయం స్పష్టతలేకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వివిధ రకాల పంటలను సాగు చేసేందుకు రైతులు నరం జామా సిద్దం చేసుకున్నారు. ఇలాంటి పరిస్థితులల్లో అటు కూటమి చెల్లించే మొత్తంతో పాటు పిఎమ్ కిసాన్ మొత్తం కూడా ఒకే సారి చెల్లిస్తే ఊరట కలుగుతుందని రైతులు చెబుతున్నారు. బహుశా నెలాఖ రుకు చెల్లిస్తారనే మాట వినవస్తోంది. ఏది ఏమైనా పిఎమ్ కిసాన్ పథ కం ద్వారా చెల్లించే మొత్తం కోసం రైతులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని చెప్పడంలో సందేహంలేదు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లె :ప్రతినెల 4వ ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చిన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక జీఆర్టీ పాఠశాల నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె, పరిసర ప్రాంతాల్లో దృష్టి లోపాలు ఎదుర్కొంటున్న ప్రజలు ఈనెల 4 వ ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, దృష్టి సమస్యలను అధిగమించాలని కోరారు. కంటిలో శుక్లం ఉన్న వారిని గుర్తించి, వారిని చెన్నైకి శంకర్ నేత్రాలయకు ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి ఐఓఎల్ ఆపరేషన్లు పూర్తి చేసిన అనంతరం, తిరిగి మదనపల్లె కు చేర్చ డం జరుగుతుందని వివరించారు. బెంగుళూరు రోడ్డులోని జీఆర్టీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరం జరుగుతుందని తెలిపారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా, ప్రతినెల 4వ ఆదివారం కొనసాగుతున్న ఈ కంటి వైద్య శిబిరాల ద్వారా దృష్టి లోపాలు ఎదుర్కొంటున్న వేలాది మందికి దృష్టిలోపాలు సరిచేయడం జరిగిందన్నారు. కావున ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజక వర్గం, పరిసర మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే రోగులకు ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుం దన్నారు. మరిన్ని వివరాలకు చిన్ని 9440078976,9849173171 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

జిప్సం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర- పీలేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేరుశనగ పండిస్తున్న రైతులకు జిప్సం సెబ్సిడీ రూపంలో ఇచ్చి ఆదుకోవాలని అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణులు బోధిషావలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడును కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్లో సుమారు 120 లక్షల ఎకరాల్లో (46 లక్షల హెక్టార్లలో) వేరుశనకు సాగుతోందని అన్నమయ్య జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో (48 వేల హెక్టార్లలో సాగుతోందని గడిచిన కొన్ని సంవత్సరాలలో ఖరీఫ్ సీజన్లో వాతావరణ మార్పుల వలన ఆశించినంత దిగుబడి రాకపోవడమే కాకుండా నాణ్యమైన పంట రైతులకు అందడం లేదని అన్నారు. కావున ఈ సంవత్సరంలోనైనా రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీపై జిప్సం అందించి రైతులను ఆదుకోవాలని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషా వలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

నిబంధనలకు లోబడే గాయత్రి స్టోన్ క్రషర్స్ నిర్వహణ

విశాలాంధ్ర- మదనపల్లె : ప్రభుత్వ నిబంధనలకు లోబడే గాయత్రి క్రషర్స్ నిర్వహిస్తున్నామని గాయత్రి గ్రూప్స్ కంపెనీ డైరెక్టర్ జబ్బల శ్రీ సాయి స్పష్టం చేశారు. ఆదివారం టిడ్కో కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004 లో అప్పటి మదనపల్లె తహసిల్దార్ 3.5 ఎకరాలలో జబ్బల మీనా, జబ్బల శ్రీనివాసుల పేరిట గాయత్రి స్టోన్ క్రషర్స్ నిర్వహణకు అనుమతులు ఇచ్చారన్నారు.అప్పటి నుండి తాము క్రమం తప్పకుండా రెన్యువల్ చేసుకుంటూ క్రషర్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖ ఇందుకు ఎన్ఓసీ సైతం ఇచ్చిందన్నారు.ఈ సందర్భంగా మూడు నెలల కిందట 2029 వరకు రెన్యువల్ చేసిన పత్రాలను పాత్రికేయుల ముందు ఉంచారు. అయితే జూన్ 10న అర్ధరాత్రి కొంతమంది దుండగులు క్వారీలోకి ప్రవేశించి గాయత్రి కంపెనీకి చెందిన వాహనాలను ధ్వంసం చేసి, సిబ్బందిపై దాడి చేశారన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ, మదనపల్లి డి.ఎస్.పి, తాలూకా సిఐలకు ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. పోతబోలు గ్రామ పరిధిలో రిసార్ట్, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి 7.5 ఎకరాల భూమి చేయగా ఆక్రమణ అంటూ దుష్ప్రచారం చేశారన్నారు. ఈ క్రమంలో తహసిల్దార్, ఆర్ఐ, వీఆర్ఓ స్థలాన్ని సందర్శించి, ఆక్రమణ జరగలేదని తేల్చారన్నారు. ఇప్పటికైనా జబ్బల శ్రీనివాసులు కుటుంబంపై, గాయత్రి గ్రూప్స్ ఆఫ్ కంపెనీపై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జబ్బల కుటుంబం, గాయత్రి గ్రూప్స్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- రామసముద్రం: రామసముద్రం మండలంలోని చెంబకూరు పంచాయతీ బలిజిపల్లె శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది గుర్తు తెలియని వాహనం ఢీకొని దిగువపల్లె కు చెందిన ఎం.లక్ష్మీనరసమ్మ(65) మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు చంబకూరు పంచాయతీ, బలిజిపల్లి ఏసీ గోడౌన్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని దిగువపల్లె కు చెందిననారాయణస్వామి భార్య లక్ష్మీనరసమ్మ (65) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన కృష్ణమ్మ(74), శ్రీనివాసులు(58) కు తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులను మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి రుయాకు తీసుకు వెళ్లారు. శ్రీనివాసులను మెరుగైన వైద్యం కోసం వేలూరు తరలించిన కుటుంబ సభ్యులు తెలిపారు మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మృతురాలి కుమారుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ఈ నెల ఆఖరికి కమిటీలను పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గ్రామ, మండల, పట్టణ స్థాయి కమిటీలను జూన్ ఆఖరి కల్లా పూర్తి చేస్తాం అని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. స్థానిక అభ్యాస్ జూనియర్ కళాశాల ఆవరణంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నేపధ్యంలో నియోజికవర్గంలోని బూతు స్థాయి కమిటీలు మరియు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రొద్దుటూరు నియోజికవర్గ పరిశీలకులు ప్రసాద్, సాంబశివారెడ్డి, రాయుడులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ఈ నెల ఆఖరి కల్లా కమిటీలు పూర్తి చేస్తాం అని ఆశావహులు తమ పేర్లను రెండు రోజులలో అందజేయాలని అన్నారు. నియోజికవర్గ అబ్జర్వర్ ప్రసాద్ మాట్లాడుతూ కమిటీలో సభ్యులుగా పొందాలంటే ముందుగా కుటుంబ సాధికార సదన్లో సభ్యులుగా ఉండాలన్నారు. కమిటీలో ఎవరయితే ఉండాలనుకుంటారో వారు పూర్తి స్థాయిలో పని చేయాల్సి ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సంధర్భంగా పాఈర్ట చేసే విధి విధానాలు, ప్రతిపక్షాల విమర్శలు తిప్పి కొట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, ఆసం రఘురామిరెడ్డి, బచ్చల ప్రతాప్, పుల్లయ్య, కుతుబుద్దీన్, ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యమే ప్రొద్దుటూరుకు శాపం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పాలకుల నిర్లక్ష్యం మూలంగా ప్రొద్దుటూరు ప్రాంతంలో ఒక్క పరిశ్రమ నెలకొల్పడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆరోపించారు. సీపీఐ 22వ పట్టణ మహాసభల సంధర్భంగా గాంధీరోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ పసిడిపురి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపను ఏ ఒక్క పరిశ్రమను ఏ ఒక్క పాలకుడు కృషి చేయలేదని పర్యావసానంగా ఇక్కడ యువత బెంగుళూరు, చెన్నై, కువైట్ అంటూ వలసలు వెళ్లిపోతున్నారని అన్నారు. పాలకేంద్రం, కాటన్ మిల్లు మూతపడి 30ఏళ్లు దాడిన వీటిని తెరిపించాలనే చిత్తశుద్ధి గాని నూతన పరిశ్రమ ఏర్పాటుచేసే ఆలోచన గాని పాలకులు ఎందుకు ఆలోచించట్లేదని ఆయన ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ ఐటీ రంగానికి రాష్ట్రంలో ద్వారాలు తెరిచామన్న మాటలు నిజం చేయాలంటే కడప జిల్లాలో ఐటీ పరిశ్రమలు ఏర్పాటుచేయాలన్నారు. సూపర్ సిక్స్పథకాల్లో తల్లికి వందనం అమలులో కోతలేంటో ఈ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి ఎప్పుడు చెల్లిస్తారని కేవలం స్థానిక సంస్థల ఎన్నికల ముందర ఓట్ల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం అరకొర పథకాలు విడుదల చేస్తారా అని ప్రశ్నించారు. మహానాడులో పది రోజుల్లో కడప ఉక్కు పరిశ్రమకు శంఖుస్థాపన చేస్తానని నమ్మించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20రోజులు దాటిన ఎందుకు నిధులు కేటాయింపు సత్తెర పనులను చేపట్టడం లేదని కేవలం కడప జిల్లాలో మహానాడు కాబట్టి ప్రజలను మాయమాటలతో మోసగించాలనుకుంటున్నారా అని కడప జిల్లా ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన తీర్పు చెప్తారని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి నుండి 21మంది ఉద్యోగ సిబ్బంది ట్రాన్స్ఫర్ అయి వెళ్లిపోయారని కానీ ట్రాన్స్ఫర్లలో తిరిగి ప్రొద్దుటూరుకు వచ్చిన వారు 8మంంది మాత్రమేనని అంటే పుర ప్రజలకు మెరుగైన వైద్య సేవలను దూరం చేసే కుట్ర కాదా అని ఆయన అన్నారు. మోడి జపం చేసే కూటమి ప్రభుత్వం స్పెషల్ స్టేటస్కు ఒత్తిడి ఎందుకు చేయడం లేదని మీ రాజకీయ ప్రయోజనాలకు ఈ ప్రాంత వాసులు బలి కావాలా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటును ఎప్పుడు చేస్తారో అధికార పార్టీ ప్రజలకు తెలపాలని లేనిపక్షంలో ప్రొద్దుటూరు సమగ్ర అభివృద్ధికై పోరాటాలకు సిద్ధం అవుతామని వారు హెచ్చరించారు. అనంతరం పెన్నానగర్ లోని పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు రామకృష్ణ ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రతినిధుల సభలో పట్టణ నూతన కార్యదర్శిగా పి.సుబ్బరాయుడుతో పాటు కౌన్సిల్ సభ్యులుగా జి.రామకృష్ణ, డి.శివారెడ్డి,చంద్రశేఖర్, దేవరశెట్టి నరసింహా, మచ్చ శ్రీను, హరి, ప్రమీళ, సుజాత, దస్తగిరి, పీటర్, చైతన్య, మద్దిలేటి, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, మధులను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, జిల్లా సమితి సభ్యులు మిడుతూరు ప్రసాద్. డిహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి ఇమ్మాన్యుయల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఐదు కోట్ల ఆంధ్రులది

జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఐదు కోట్ల ఆంధ్రులదని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ అన్నారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు అవలంబించని ధోరణి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ రౌడీయిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషిస్తూ గాంజా స్మగ్లర్లని రౌడీ మూకలని హత్యలు మానభంగాలు చేసే సంఘవిద్రోహశక్తుల్ని ప్రోత్సహిస్తూ వాళ్ళని రాజకీయంగా ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసేకి ప్రయత్నిస్తున్న జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల పైన ఉందన్నారు. మొన్న పల్నాడులో జగన్మోహన్ రెడ్డి పరామర్శ అనే కారణంతో బల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించి ఆ కార్యక్రమంలో తన సొంత కారు కింద ఒక వ్యక్తిని తల పగిలే విధంగా అతని మరణానికి కారణమై కనీసం వాళ్ళని పట్టించుకోకుండా అతని చావుకు వీళ్లకు కారణం లేనట్టు తప్పించుకొని ఆ కార్యక్రమం సక్సెస్ అయిందని ప్రజల్లో ప్రూవ్ చేసుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ప్రవర్తించారే తప్ప కనీసం అతని జగన్మోహన్ రెడ్డి సొంత కారు కింద పడి ఒక వ్యక్తి మరణం చెందితే కనీసం వారిని పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇదే వ్యక్తి తన తండ్రి చనిపోయినప్పుడు బాధతో మరణించారని కొన్ని వందల మందిని ఐదు సంవత్సరాల పాటు ఓదార్పు యాత్ర పేరుతో పరామర్శించిన సంగతి మనందరికీ తెలిసిందే అలాంటి వ్యక్తి ఈరోజు అతని కారు కింద పడి ఒక అమాయకం ప్రాణం కోల్పోతే దాన్ని ఈరోజు పరామర్శించిన పాపన్న పోలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి పైగా స్మగ్లర్లకు వత్తాసు పలుకుతాడు మానభంగాలు హత్యలు

చేసే రౌడీలకు వత్తాసు పలుకుతాడు మేము అధికారం లోకి వస్తే నరుకుతామని మాట్లాడే ఉన్మాదులకు సపోర్ట్ చేస్తూ జగన్మోహన్ రెడ్డి స్టేట్మెంట్ ఇస్తాడు ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటే రాష్ట్రానికి దేశానికి మరీ ముఖ్యంగా మన భారత దేశ రాజ్యాంగానికి ముప్పు ఇకనైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చిన వీళ్ళకి బుద్ధి రాకపోగా మరింత విపరీత బుద్దులు మరింత దాడి చేసే తత్వం వస్తుందన్నారు. ప్రజలందరూ గమనించాలి వైఎస్ఆర్సిపి కి వచ్చే ఎన్నికల్లో గాని ఏ ఎన్నికల్లో గాని మద్దతు ఇవ్వకుండా వైఎస్ఆర్సిపి ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి పారదోయాల్సిన అవసరం ఉంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలి అని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు అమర్ నారాయణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు సునీత, మాలతి రమేష్, నగీన, రమణారెడ్డి, చిరంజీవి, రమణ, రెడ్డి ప్రసాద్, రమేష్, యువ నాయకులు దేవేంద్ర ,మనోజ్, నాగేంద్ర పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి: ఎంపి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలో 9.5 కోట్ల రూపాయలతో జరుగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని రాజంపేట పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ హోంశాఖ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సంబంధిత రైల్వే కాంట్రాక్టర్లను కోరారు. ఆదివారం స్థానిక సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, న్యాయవాది వైసిపి సీనియర్ నాయకులు రాచ పూటి సురేష్ బాబు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో, నాయకులతో కలసి క్షేత్రస్థాయిలో రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, విద్యార్థిని విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాలు ప్రారంభం అయితే పనులు ఆగిపోతాయి,వర్షాలు రాక ముందే అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని కోరారు.స్థానికులకు అసౌకర్యం కలగకుండా అండర్ బ్రిడ్జి పనులు చేపట్టాలన్నారు. ఎంపి,మాజీ ఎమ్మెల్యే వెంట కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, వైసిపి నాయకులు తిరుపతి సూరి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్ బాబు, అనంతరాజుపేట ఎంపిటిసి బండారు మల్లిఖార్జున,బి మహమ్మద్ ఆజాద్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం పెద్ద కుడాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు 1984-85 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం హర్షాతిరేకంగా జరిగింది. ఈ సందర్భంగాపూర్వ విద్యార్థులు తమ బాల్య స్మృతులను గుర్తుచేసుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, అప్పటి ప్రియ ఉపాధ్యాయులు కొండ్రెడ్డి వీరా రెడ్డి, వారి సతీమణి వెంకటలక్ష్మమ్మను ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పూర్వ విద్యార్థులు రాజశేఖరరెడ్డి, పద్మనాభ రెడ్డి సమన్వయ కర్తలుగా ముఖ్యపాత్ర పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ పారిశ్రామికవేత్త అయిన రాజగోపాల్ రెడ్డి పాఠశాల అభివృద్ధి నిమిత్తం ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణ ఆనందం, అనుబంధంతో నిండి, ఒక ఆత్మీయ వేదికగా మారిన ఈ సంఘటన తమ మధుర స్మృతులలో నిలిచిపోతుందని వారు పేర్కొన్నారు.

ముద్దనూరులో..

విశాలాంధ్ర-ముద్దనూరు: మండల పరిధిలోని రాజులగురువాయపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్లో 1996-97లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి అభినందనాలు తెలుపుకున్నారు .పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఫక్రుద్దీన్ , లక్ష్మయ్య ,నారాయణరెడ్డి , కృష్ణారెడ్డి ,కొండారెడ్డి తదితరులు మాట్లాడుతూ, అంతత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 29 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని పూర్వపు విద్యార్థులు నిర్ణయం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు కొండారెడ్డి, సారెడ్డి వెంకటరామిరెడ్డి, అశ్వర్థరెడ్డి, బాబురెడ్డి, సరస్వతి, లక్ష్మి, ఇంద్రావతి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ గురిగింజకుంట వెంకటరమణ నాయుడుకు నివాళి

విశాలాంధ్ర-సుండుపల్లి: మండలం చిన్న గొల్లపల్లె గ్రామం అప్పయ్యగారి పల్లె వాస్తవ్యులు గురిగింజకుంట శివ ప్రసాద్ నాయుడు (గుట్టబాబు) టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ తండ్రి మాజీ సర్పంచ్ గురిగింజకుంట వెంకటరమణ నాయుడు దశదిన ఖర్మ కాండలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి టీడీపీ నాయకులతో కలిసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల ఎంపీపీ రాజమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంచరకాయలు వచ్చేశాయ్..

- డబల్ సెంచరీ దాటిన ధరలు - కొనుగోలు చేయలేని స్థితిలో సామాన్యులు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతి సహజ సిద్ధంగా లభించే కాంచరకాయలు చికెన్ ధరలతో సరితూగాయి. వీటి ధర కిలో రూ.250లు చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం చికెన్ కూడా మార్కెట్లో కిలో రూ.250లు చొప్పున విక్రయిస్తున్నారు. ధరలు ఎక్కువగా ఉండటంతో సామాన్యులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు కాంచరకాయలపై మొగ్గుచూపలేదు. సమయం సందర్భం రావడంతో అవి మార్కెట్లో దర్శనమిస్తున్నాయి. వీటికి ప్రత్యేక సాగు అంటూ ఉండదు. సమయానుకూలంగా పంట గట్లపైనా చేలల్లో లభిస్తాయి. ప్రతి ఏటా జూన్, జులై, ఆగస్టు మాసాలల్లో మాత్రమే ఇవి ఫలమిస్తాయి. ఇవి ఎక్కువగా వేరుశనగ పంటలో కాపుకాస్తాయి. మూడు దశాబ్దాల క్రితం ఇవి ఏ పల్లె చూసినా విరివిగా లభించేవి. వీటిని కొంత మంది దానం కూడా చేసేవారు. రాయలసీమ ప్రాంతం కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలో వీటి ఉత్పత్తి ఎక్కువగా కనిపిస్తుంది. ఒకప్పుడు ఉచితంగా లభించిన కాంచరకాయలు ఇప్పుడు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. వీటి నిత్యం లభించే కాకరకాయల పోలికతో ఉంటాయి. కాకపోతే కాకరకాయల కంటే కాస్త చిన్నవిగా ఉంటాయి. వీటినే చిన్నకాకరకాయలు లేదా కాసరకాయలు అని కూడా పిలుస్తారు. వీటిలో సి విటమిన్ ఉండటం వల్ల ఆరోగ్యానికి దోహదపడతాయి. కాస్త వగరు కాస్త చేదు ఉన్నా తినడానికి భలే రుచిగా ఉంటాయి. ఇవి షుగర్, బిపి వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దివ్య ఔషధంలా పనిచేస్తాయని వైద్యులు చెబుతున్నారు. వీటిని నిల్వ చేసుకునే అవకాశం కూడా ఉంది. ఎండబెట్టిన తర్వాత నిల్వ చేసుకుని ఆ తర్వాత తీరిక దొరికిన సమయంలో వేపుడుగా చేసుకుని ఆరగిస్తాయి. కాంచరకాయలను చూస్తే ప్రతి ఒక్కరికీ నోరూరిస్తుంది. వీటిని తినాలనే తపన కలుగుతుంది. ఇవి నిత్యావసర వస్తువుకాకపోయినా సమయంలో వచ్చిన వీటిని ఆరగించాలన్న కోరిక అందరిలో ఉంటుంది. ప్రస్తుత ధర చూస్తే చికెన్ ధరల కంటే మరింత ఎక్కువగా ఉన్నాయి. అందుకే ఇవి సామాన్యులకు రుచింపలేదు. వీటిని ఎండబెట్టుకుని మిగతా సమయాలల్లో కూడా వేపుడు చేసుకుని ఆరగిస్తారు. అయితే కాంచరకాయల కొరత నేపథ్యంలో మధ్య, పేద, సామాన్య తరగతి ప్రజలు వాటి కొనుగోలు దూరంగానే ఉన్నారని చెప్పవచ్చు. ఇప్పుడిప్పుడే అవి మార్కెట్లోకి వచ్చేశాయి. ముమ్ముందు మరిన్ని కాంచరకాయలు అందుబాటులోకి వస్తే వీటి ధరలు తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. రవాణా చార్జీలు విపరీతంగా పెరిగినందున వాటి ధరలు తాము పెంచాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. అందరికీ అనుకూలంగా ఉండేలా కాంచరకాయలు ధరలు అందుబాటులోకి రావాలని ఆశిద్దాం.

కార్పెంటర్లకు అండగా ఉంటాం

- కార్పెంటర్ల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయం నందు ఆదివారం కార్పెంటర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి వారిని దుశ్శాలువ కప్పి సన్మానించడం జరిగినది. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్పెంటర్ల సమస్యలు చమర్తి దృష్టికి వారు తీసుకు రాగా అందుకు చమర్తి సానుకూలంగా స్పందించి వారి సమస్యలను, ఇంటి పట్టాలు, ఇండ్లు లాంటి మౌలిక వసతులు కల్పించాలనే వారి కోరిక మేరకు వారికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు. అంతేకాకుండా బీసీలు పార్టీకి వెన్నుముక లాంటి వారని, అలాంటి వారికి పార్టీ తో పాటు తాను కూడా అండగా ఉంటానని,తనకు తెలిసిన రాజకీయం పార్టీ మద్దతుదారులకు అండగా ఉండడమే అని, ఏ సమయంలో అయినా తాను కార్పెంటర్లకు అండగా ఉంటానని తెలిపారు. వారి భద్రతకు, భవిష్యత్తుకు భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు. గీతాంజలి విద్యా సంస్థల అధినేత రమణ, రాజంపేట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లిరెడ్డయ్య నాయుడు, కార్పెంటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్ల అంజి బాబు, ఆచారి, ఉపాధ్యక్షులు సాంబ శ్రీనివాసులు, సెక్రటరీ మనీ ఆచారి, ట్రెజరర్ చంద్ర ఆచారి, జాయింట్ సెక్రెటరీ చంద్రమౌళి ఆచారి, సుబ్రహ్మణ్యం నాయుడు, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండెమయ్యను పరామర్శించిన విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని ఈడిగిపల్లెకు చెందిన వైసీపీ నాయకులు మండయ్య అనారోగ్యంతో ఉన్న సందర్భంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబానికి అండగా ఉంటామని మండయ్య ఆరోగ్య విషయాలపై శ్రద్ధ వహించాలని భార్య లక్ష్మీదేవికి తెలిపారు అదేవిధంగా మండయ్య కుమారుడు నవీన్ కు గత వారం రోజుల వివాహం సందర్భంగా పెళ్లి కుమారుడు పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరయ్య రఘునాథ వినయ్ కుమార్ జగదీష్ శివ జగిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నందలూరు: మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి సమీపంలో రాజంపేట పట్టణానికి చెందిన డాక్టర్ కృష్ణాస్ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 150 మంది రోగులకు బిపి, షుగర్, ఇతర రక్త పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకృష్ణ మాలెపాటి మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకముల ఎండోస్కోపిక్, ల్యాపరోస్కోపిక్, చెవి, ముక్కు, గొంతు, కోత కుట్టు లేని ఆపరేషన్లు చేయబడును అని తెలిపారు. డాక్టర్ జి. విన్య, డాక్టర్ సోహెల్, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మాజీ ఎంపీపీ పల్లె సుబ్రహ్మణ్యం, రాజంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్, ఉప్పు శెట్టి రెడ్డయ్య, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, చక్రాల సాయినాథ్, రోగులు పాల్గొన్నారు.

నేడు నాగారపమ్మ తల్లి మూడవ వారం జాతర మహోత్సవం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బండకాడ ఈడిగపల్లె గ్రామంలో వెలసి వున్న నాగారపమ్మ తల్లి మూడవ వారం జాతరను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా డీజే ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరునాల అనంతరం ప్రతి ఏటా మూడవ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాత్రికి విద్యుత్ దీపాలంకరణతో, మేళతాళములతో, చెక్కభజనలతో చాందిని బండ్లతో నిండు తిరునాల జరుపుతున్నట్లు వారు తెలిపారు. భక్తులు ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్దలతో దర్శించుకుని జాతరను తిలకించవలసిందిగా కోరారు.